

# RONTGEN

## OPEN BOOK TALENT TEST

యర్రగొండ పాలెం మండల స్థాయిలో 8 వ తరగతి మరియు 9 వ తరగతి చదువుతున్న వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల కొరకు **IGNITE PHYSICS GROUP** ఆధ్వర్యంలో 2016 సంవత్సరం మార్చి 27 వ తేదీన (ఆదివారం నాడు) **'రాంట్‌జెన్ జయంతి'** ని పురస్కరించుకుని **RONTGEN OPEN BOOK TALENT TEST** ను నిర్వహించుచున్నామని తెలియజేయుటకు సంతోషించుచున్నాము.

ఈ పోటీ కొరకు ఎంపిక చేయబడిన పుస్తకము **'దశ మార్చిన దార్శనికులు'** ప్రముఖ శాస్త్రవేత్తల కృషి-సమగ్రంగా

(ఇందులో డాక్టర్ వై.సుబ్బారావు, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, ఛార్లెస్ డార్విన్, జగదీష్ చంద్రబోస్, విశ్వేశ్వరయ్య, అలెగ్జాండర్ ఫ్లెమింగ్, సి.వి.రామన్, ఎడిసన్, సలీం అలీ, లూయీ పాశ్చర్ ల విశేషాలు కలవు.)

**రచన మరియు సంకలనం :** శ్రీ మావిళ్ళపల్లి శ్రీనివాసులు – స్కూల్ అసిస్టెంట్ బయాలజీ(జి.హెచ్.ఎస్.-పొదిలి)
ప్రకాశం జిల్లా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ సమన్వయ కర్త

ఓపన్ బుక్ టాలెంట్ టెస్ట్ అనగా విద్యార్థులు ఈ పుస్తకం నందలి అంశాలను స్వయంగా చదివి చక్కగా ఆకళింపు చేసుకుని వారిదైన రీతిలో ముఖ్యమైన అంశాలను ఎంపిక చేసుకుని, అవసరమైతే కొన్ని అంశాలను మరేదైనా కాగితంలో వ్రాసుకుని టాలెంట్ టెస్ట్ కు హాజరు కావచ్చు. టాలెంట్ టెస్ట్ నందు ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలను తెలిసిన వెంటనే నేరుగా గానీ లేదా పుస్తకం నందు పరిశీలించి గానీ గుర్తించవచ్చు.

**IGNITE PHYSICS GROUP** ఉద్దేశ్యం : విద్యార్థులలో పుస్తక పఠనాభిలాషను పెంపొందించడం. మరియు విద్యార్థులలో వారికి తెలియని అంశాలను పుస్తకాలను పరిశీలించి సమాధానాలు వ్రాసే దృక్పథాన్ని కలిగించడం.

**మండల స్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆకర్షణీయమైన పుస్తక బహుమతులు అందజేయబడును.**

| | | |
|---|---|---|
| ప్రథమ బహుమతి | : | 1116-00 విలువ గల పుస్తక బహుమతులు |
| ద్వితీయ బహుమతి | : | 516-00 విలువ గల పుస్తక బహుమతులు |
| తృతీయ బహుమతి | : | 316-00 విలువ గల పుస్తక బహుమతులు |

ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను సంబంధిత పాఠశాల యాజమాన్యము వారి ద్వారా మార్చి 15 వ తేది సాయంత్రం 5 గంటలలోగా నమోదు చేయించుకోగలరు.

**ప్రవేశ రుసుము 5-00 రూపాయలు (నామ మాత్రము)**

**<u>గమనిక</u>** : విద్యార్థుల సౌకర్యార్థం రూ. 63-00 ఖరీదు గల **'దశ మార్చిన దార్శనికులు'** పుస్తకమును పుస్తక రచయిత మరియు ప్రచురణ కర్తల సహకారముతో రూ. 30-00 లకు అందజేయగలమని తెలియజేస్తున్నాము.

టాలెంట్ టెస్ట్ విధానం : 100 బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు – 100 నిమిషాలు.
(90 ప్రశ్నలు పుస్తకం నుండి మరియు 10 ప్రశ్నలు సాధారణ కనీస ప్రతిభ అంశాలు)

టాలెంట్ టెస్ట్ తేది : మార్చి 27 సమయం : ఉదయం 9-30 గంటలకు.

టాలెంట్ టెస్ట్ వేదిక : క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ , కొలుకుల రోడ్, యర్రగొండ పాలెం, ప్రకాశం జిల్లా.


| | | | |
|---|---|---|---|
| వివరములకు | వి.నాగమూర్తి | - ఫిజిక్స్ టీచర్ | 9441786635 |
| | శాఖమూరి శ్రీనివాసరావు | - ఫిజిక్స్ టీచర్ | 9441075753 |

ఇట్లు
IGNITE PHYSICS GROUP